ముక్కు

"చదలవాడ"

"బ్రతికియుండిన సుఖములు బడయవచ్చు" అన్నాడొకకవి. "బ్రతికివుంటే బలుసాకైనా తినవచ్చును" అన్నాడింకొక ఆహారనిపుణుడు. (*Food Expert*) ఇంచుమించుగా అదేఅభిప్రాయాన్నే "ఊపిరివుంటే ఉప్పు అమ్మికూడా బ్రతకవచ్చు" అన్నాడొక వ్యాపారదృక్పథం గల పెద్దమనిషి. ఆకవి, కక్కుర్తిమనిషి, వణిగ్వరుడు - ముగ్గురూ మూడువిధాలుగా అన్నారేగాని ఊపిరివుండడానికి కారణభూతమై మానవశరీరంలోని ముఖ్యావయవాల్లో ఒకటై పంచేంద్రియాలలో ప్రముఖస్థానంవహించిన ముక్కునుగురించి ఒక్కముక్కకూడా చెప్పకుండా ముభావంగా వదిలేశారు. కాని, తిన్నగా ముచ్చటించేకొద్దీ ముక్కుయొక్క ప్రాముఖ్యం మనలను ముగ్ధులనుచేసి తీరుతుంది.

తరులతాదులు, పశుపక్ష్యాదులు మనలాగే ప్రాణవాయువును పరిగ్రహించుచున్నవిగాని వృక్షజాతికి ముక్కు అసలేలేదు. పక్షులకు ముక్కు, నోరు కలిసినట్లుగానే కనిపిస్తుంది. మృగజాతికి ముక్కంటూ ఒకటి వుండినా అది ఊపిరిపీల్చుకోవడానికి పనిపట్టడానికితప్ప మరెందుకూ పనికిరాదు. ఆరీతిగాకాకుండా మనముక్కు చాలా విషయాల్లో ముఖ్యపాత్ర వహిస్తుంది. ఒకవంక ఊపిరిపీల్చుకుంటూ బ్రతికి "బలుసాకుతిని" - ప్రాపంచిక "సుఖములు బడయడం" కాకుండా ప్రాణాయామంచేస్తూ పరమేశ్వరధ్యానంలో మనసు మగ్నంకావించి శక్తి పొందడానికిన్నీ ముక్కు మూలాధారమైనది. యోగాభ్యాసంచేత,

"పవనునిబంధించి పశ్చిమవీథి -
జొనిపి కోణత్రయ శుద్ధిగావించి -
మనసుతోడనెగూడ మళుపించితెచ్చి -
కుండలి నిజశక్తిగూర్చి సంప్రీతి -
కొండొండ కమలంబు లొగినాలుగడచి-
అట చంద్రమండలం బల్లనజేర్చి"

ఆనేస్థితినిపొంది యోగేశ్వరుడైన పరమేశ్వరుని ప్రసన్నంచేసుకొని "యోగేనాంతే తనుత్యజ" అన్న సూక్తిప్రకారం తనువును వీడి జన్మ తరింపజేసుకోవడం ముక్కులేకుంటే ముమ్మాటికీ సాధ్యం కాదు. ఇంత సూక్ష్మమైన అవయవం మోక్షసాధనకు మొదటి మెట్టుగా వుండడంచూస్తే "సూక్ష్మంలో వుంది మోక్షం" అన్నమాటకు అర్థం తెలుస్తుంది.

ఆధ్యాత్మికంగా అంతటి ప్రయోజనం కలిగివుండడంకాక, ముఖానికి అందం చేకూర్చడంలోనూ ముక్కుకు సాటిలేదు అందుకనే మనము "కన్ను, ముక్కు తీరు" చూడనిదే కన్యలను వరించము. ఆ ముక్కు తీర్చిదిద్దినట్లు ముచ్చటగావుంటేనే ముక్కుపుడక, ముక్కర, బులాకీ, నత్తు మొదలైన నగలు ధరించి ముద్దు మురిపెం తీర్చుకోవడానికి వీలు కలుగుతుంది. "ముక్కులేనివాడు ముక్కిడి" అని ఒకట్రోతరగతి వాచకంలో ఒకానొక పాఠంలో చెప్పి వుంది. అటువంటిముక్కిడికి ముక్కుపుడక ధరించే భాగ్యం వుండదు. "నాసాగ్రే నవమౌక్తికం" అని శ్రీ కృష్ణుని తన మనఃఫలకంలో చిత్రించుకొని ఒకకవి మననంచేసుకొన్నాడు. శూర్పణఖ మొదట శ్రీరామచంద్రమూర్తిని మింగేద్దామనే తలంపుతో, "ఉత్తుంగనాసియు, సుగ్రభావంబు"తో వచ్చింది. కాని తీరా ఆ నల్లవాణ్ణిచూచి వల్లమాలిన మోహంతో పతివికమ్మని మతిచెడి పైకొచ్చింది.. అంతటి రక్కసి సరసం ముక్కు, చెవులు కోయడంతో ముగిసింది. "చేయొడ్డి వలచివచ్చిన చెవులుముక్కుపోయే" అనే సామెతకూడా ఆ సందర్భంలోనే అవతరించింది. ముక్కు పోగొట్టుకొన్న శూర్పణఖ ముఖంచెల్లక రావణుని దర్బారులోకివెళ్లి "ఇదె నాదు ముఖభంగమీక్షింపునాదు - కొదవనీ కొదవగా కోర్కెభావింపు" అని మొరపెట్టుకొనింది. అంతటితో ఆగక తన ముక్కుపోయినా సీతమ్మవారి ముక్కును" ఆ చెక్కులా ముక్కు, ఆసోయగంబు నేమందునే గాననే యింతులందు"అని వర్ణించింది.

కవులు మామూలుగా స్త్రీలముక్కులను మరుని తిలపుష్పబాణ మీ మగువముక్కు" అని నువ్వు పువ్వుతో పోలుస్తారు. కాని చాలా మంది ప్రబంధకవులు తమ నాయికల కచకుచాది వర్ణనల హడావిడిలో పడి మరిచిపోయి కాబోలు, అక్కడక్కడ గాలివాటుగా ఒక పద్యపాదం ముక్కుకు వినియోగించినట్లు తోస్తుంది. ఆ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నంది తిమ్మన,

"నానా సూన వితానవాసనల
నానందించు సారంగమే
లా నన్నొల్ల దటంచు గంధఫలి
బల్కాకన్ దపంబంది, యో
షా నాసాకృతి బూని సర్వసుమ
సౌరభ్య సంవాసియై
పూనెం బ్రేక్షణ మాలికా మధుకరీ
పుంజంబు లిర్వంకలన్"

అనే పసందైన పద్యం ముక్కును గురించి చెప్పి "ముక్కుతిమ్మన" అనిపించుకొన్నాడు. నందితిమ్మనగా వుండేటప్పుడు కనిపెట్టలేని చాణ్యం ఆయన కవిత్వంలో ఆ

(48-వ పేజీ చూడండి)

ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు
విక్టర్ హ్యూగో రచించిన
★ ఘంటారావం ★
నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం
అనువాదకులు సూరంపూడి సీతారామ్
వెల రు. 1-8-0 పోస్టుఖర్చులు ప్రత్యేకము
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1.

★ ముక్కు ★

(11 వ పేజీ తరువాయి)

తర్వాత నే కనుక్కొన్నారు రసికులు. ఆ మీదట "ముక్కు తిమ్మనార్యుముద్దుపలుకు" అని ఆయన కవిత్వాన్ని మాచి మురిసిపోయారు. పెద్దనామాత్యుడు ముక్కును గురించి యేదీ చెప్పినట్లు తోచదుగాని, ఆయన ముక్కుమాత్రం అసాధ్యమైనది. ఆయనగారి ముక్కును ఈ కాలంలో అయితే ఇన్సూరు చేసేవారు. "మృగమద సౌరభ విభవ - ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీగంధ - స్థగితేతర పరిమళమై - మగువ పొలుపు తెలుపు నొక్క మారుత"మును ఆయన ముక్కు గుర్తించగలిగింది. "నిరుపాధి స్థలం"లో "రమణీప్రియదూతిక" తెచ్చి యిచ్చే తాంబూలంలోని కస్తూరి(మాత్రలే!) పచ్చకర్పూరపువాసనలే "మృగమద సౌరభ విభవ ద్విగుణిత ఘనసార సాంద్ర వీటీ గంధం"గాను, అంతకు మించి ఆ విడెము తెచ్చిన అమ్మాయి వాసనే "మగువపొలుపు తెలుపు మారుతం"గానూ మనుచరిత్రంలో వెలిసి మనదాకా వచ్చింది. అటువంటి అంగరంగ వైభోగాలను త్యజించి, "శ్రీకైవల్యపదంబు చేరుటకునై చింతించెదన్" అని కవిత్వం మొదలు పెట్టిన పోతన ముక్కు "నీరజాత నయన నీ వనమాలికా గంధ మబ్బలేని ప్రాణ మేల?" అని దివ్యవాసనలవైపు వెళ్ళింది. అద్భుతకథలలోని రాక్షసుని ముక్కుకు "నరవాసన" ఘుమ ఘుమ లాడుతూ పట్టుపడిపోతుంది. అసలు ఏ వాసనా కనిపెట్టలేని ముక్కును, "గాడిదేమెరుగు గంధపొడి వాసన" అని గాడిదముక్కుకు, "పంది బురద మెచ్చు పన్నీరు మెచ్చునా?" అని పంది ముక్కుకు పోలుస్తారు.

కొన్ని అక్షరాలను ముక్కుతో పలకవలసి వస్తుంది. వానిని వ్యాకరణ వేత్తలు "అను నాసికములు" అని విభాగించినారు. అసలు మళయాళ భాష, చైనా భాష ముక్కుయాస (*Nasal accent*) తోనే మాట్లాడుతారు. ముక్కుతో చదివితేనే కొందరికి పద్యం సాగుతుంది. కొందరికి పాకం ముక్కునిండా కూరితేనే కలం సాగుతుంది. ఆ రీతిగా నశ్యానికి వశమైన వారికి అది లేకుంటే "ముక్కుబుడ్లు మురిగిపోతవి."

మనలో చాలామందికి "ముక్కుకు సూటిగా" వెళ్ళడం అలవాటు. సోమరిపోతులు పనిచేయడానికి "ముక్కుతో ఏడుస్తారు." దాన్నే "మూకొక్కై అళరదు" అని తమిళులు అంటారు. "ముక్కుమీద కోపం" గలవారు "ముక్కోపి" అని బిరుదు పొందుతారు. చీటికి మాటికి చిన్న విషయాలకు కోపగించే వారితో పడలేక విసిగి "చీదితే పోయేముక్కు ఎన్నాళ్ళుంటుంది లెమ్మని" ఉపేక్షిస్తారు. ఆ సందర్భంలోనే "తుమ్మితే ఊడిపోయే ముక్కును ఎన్నాళ్ళు ఆపగలం!" అని కూడా అంటారు. కక్కుర్తి మనుష్యులకు ఎంత తిన్నా "ముక్కులోకి" చాలదు. కాని వారు "ముక్కుదాకా" నే తింటారు. "మూతీ ముక్కు చూసి" గిట్టని వారి మనస్సు నొప్పించడం కొందరికి దురలవాటు. మధ్యతరగతి సంసారాల్లోని ఆర్థిక పరిస్థితులు "ముక్కు పట్టుకొంటే ప్రాణం పోయే పరిస్థితిలో" వుండడం సహజం. అలరి చిరి వారిని అదుపు ఆజ్ఞలలోకి తేవలెనంటే "ముక్కుకు గాలం వేసి లాక్కు" రావలసి వస్తుంది. ముక్కు మొగం ఎరగని వారితో మెలగడం సామాన్యం కాదు.

ఏ జాతి అక్కరలేనివారు కృష్ణా రామా అనుకుంటూ "ముక్కు మూసుకుని" మూల కూర్చుని వుంటారు. ఈత రానివారు నీళ్ళలో "ముక్కు పట్టుకొని మునకలు" వేస్తారు. కొందరు చేదుమందు కూడా "ముక్కు పట్టుకొనే" త్రాగుతారు. ఆశ్చర్యం మితిమించితే "ఔరా!" అంటూ "ముక్కుమీద వేలు పెట్టుకొంటా"రు. బిడ్డలు అక్కరలేనివారు పిల్లలకు ముక్కు కుట్టి కుప్పుస్వామి అని పేరు పెడతారు. కొందరికి "ముక్కు బెదిరి"నే నొప్పు కొరుతుంది.

లేతవయసుకు "ముక్కు పచ్చలారని ప్రాయం" అంటారు. కళ్ళజోళ్ళకు "ముక్కద్దాలు" అనే ముద్దుపేరుకూడా వుంది. అరవంలో కూడా "మూక్కు కణ్ణాడి" అనే అంటారు. ఆ ముక్కద్దాలనే "ముద్దు ముద్దుగ నుంచు, ముక్కు పయి నుంచు - చెవులు గుంచు తగిలించి పనొక్క" అని చమత్కరించినాడొక కవి. పిల్లలకు "ముక్కు కోసి సున్నం పెడతాము" అని భయపెడతాము. మన సామెత ప్రకారం మనం "ముక్కు కోసిన" గాయానికి "సున్నం పెట్టి" మాన్పదలిస్తే అరవలు "మూక్కరత్తు మెళగాపొడి" వేసి (అనగా ముక్కు కోసి మిరపపొడి వేస్తాము అని అర్థం) పుండుమీద కారం చల్లుతారు. కోపిని గాస్తే పిల్లలు "కోతీ, నా ముక్కు మురస" అంటూ అల్లరిచేస్తారు. ఒకరినొకరు "బర్రెముక్కు, కత్తిముక్కు, సొట్టముక్కు" అని వేళాకోళం చేసుకొంటారు.

ముక్కు త్రాడు లేక గొడ్లను అదుపులోకి తేలేము. ప్రతి విషయంలోనూ అనవసరంగా జోక్యం కలిగించుకొనేవారిని *Do not poke your nose in unnecessary matters* అని ఆంగ్లంలో మందలిస్తాము.

"కాకి ముక్కుకు దొండపండా!" అనే సామెత తెలుగువారికి తెలియనిది కాదు. "చిలకముక్కు కాయ" అని ఒక రకం మామిడికాయకు పేరు. "నగరి ముక్కు" అని చిత్తూరు జిల్లాలోని ఒక చిన్న కొండకు పేరు. "*WAY IN*" అనే దారిలోనే ఆఫీసుల్లోకి వెళ్ళి "*WAY OUT*" అనే దారిలోనే వెలుపలకి రావడం వంటి ఒక విధమైన క్రమశిక్షణకు అలవాటుపడినవారు ధూమపాన విధానంలోనూ ఆ పద్ధతినే అమలులో పెట్టి నోటిగుండా పొగపీల్చి ముక్కుగుండా వదులుతారు. "రెండిళ్ళకు ఒకే దూలం" అనే ముక్కునుగురించిన పొడుపు కథ కూడా పిల్లలకు బాగా తెలుసును.

పడిశంపడితే ముక్కు మూసుకుపోయి చిరాకు కలుగుతుంది. కాళీదేవి సహస్ర శిర

సిద్ధముగా ఉన్నది

టామ్‌సాయర్ ప్రపంచయాత్ర

అనువాదం:

నండూరి రామమోహనరావు

వెల రు 2-0-0

తపాలాఖర్చు ప్రత్యేకము

ఆంధ్రగ్రంథమాల - మద్రాసు 1.

ఆంధ్రపత్రిక

స చి త్ర వా ర ప త్రి క

పిల్లల ప్రత్యేక సంచిక : ముఖ్యగమనిక

దసరాకు బదులు దీపావళికి వెలువడుతుంది.

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక పిల్లల ప్రత్యేక సంచిక ఏటేటా దసరాకు ప్రచురించబడుతున్నది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ప్రకటించడం జరిగింది. కాని కారణాంతరాల వల్ల ఈ సంవత్సరం పిల్లల ప్రత్యేక సంచికను దీపావళికి ప్రచురించడం జరుగుతున్నదని పాఠకులు, ఏజెంట్లు గమనించ ప్రార్థన. దసరా పండుగకు మామూలు సంచిక ప్రచురించబడుతుంది. పిల్లలు పంపిన రచనలు, చిత్రాలు మొదలైనవి దీపావళికి ప్రచురించబడతాయి.

రచనలు పంపడానికి సెప్టెంబరు 20వ తేదీ గడువుపెట్టి ఉన్నాము. పోటీకి పంపే పిల్లల రచనలను మాత్రం ఇకపైన స్వీకరించజాలము. ఇతరుల రచనలకు గడువు అక్టోబరు 20వ తేదీ దీపావళి వ్యాసాలు, చిత్రాలు, ఫొటోలకు కూడా అక్టోబరు 20వ తేదీ వరకు వ్యవధి ఉన్నది.

—సంపాదకుడు.

క్తిలతో, రెండు కరములతో ప్రత్యక్షం అయ్యేసరికి తెనాలి రామయ్యకు సతోషం కలగడానికి బదులు సందేహంకలిగి "వెయ్యి ముక్కులను రెండు చేతులతో ఎలా చీదగలవు!" అని చిలిపిప్రశ్న వేసి "వికటకవి" అనిపించుకొన్నాడు—అమ్మవారి చేత.

పడిశం పడితే నేకాక ఏడ్చేటప్పు కూడా చీదుతారు. అందుకే "ఏడ్చేవారి ఎడమచేతి క్రింద, మొట్టేవారి కుడిచేతిక్రింద కూర్చోరాద"న్నారు. ఏదో సందర్భంలో భర్త తన మీద చేయిచేసుకోవడంవల్ల ఏడవవలసిన ప్రమేయం ఏర్పడి, తత్కారణంగా ముక్కు చీదవలసివచ్చి, తత్ఫలితంగా కొంపభారం వదిలించుకొన్న ఒకానొక సతీమణి, "మగడు కొట్టనైనా కొట్టాడు, ముక్కుభారం కాస్తా వదిలింది లెమ్మని" అమూల్యాభిప్రాయం వెలిబుచ్చి, అతగాడు కొట్టినదానికన్నా మించిన దెబ్బను అతని మీద త్రిప్పికొట్టింది. అదే ఆధునిక యుగంలోనైతే కోపంవచ్చి కోర్టుకు లాగి అతని అవకతవకతనాన్ని రచ్చకుతెచ్చి విడాకులు పుచ్చుకొని విడిపోతారు. విడిపోవడానికి వీలుకలిగించేది కాబట్టే ఆ చట్టం "విడాకుల చట్టం" అయింది. అలా మగలూ ఒక విస్తర్లో తింటూ ఒద్దికగా కాపురం చేయవలెననే ఉద్దేశ్యంతోనే, పెండ్లినాడు బువ్వం బంతి సందర్భంలో వధూవరులను ఒంటరుల విస్తళ్లలో సంగిలి వేసుకోమంటారు. లేదా వర్తన హడావిడి మిషతో వారిద్దరి విస్తళ్లను ఏకంచేస్తూ ఒక విధమైన విస్తరాకులచట్టం(?) అమలుపరిచి వారిద్దరినీ ఆ చట్టానికి బద్ధులను చేస్తారు.

కాబట్టి సరసానికి విస్తరాకులు విరసానికి "విడాకులు" ఏర్పడినవి. అటు ఆ విస్తరాకుల చట్టానికి లోబడడమూ, ఇటు ఈ విడాకుల చట్టానికి ఎగబడడమూ అన్న సందిగ్ధంలో వుంది మన నేటి సామాజిక పరిస్థితి. వివతుణతో కాపురం చేయగలిగిన ఇల్లాలికే విస్తరాకులు ఎక్కడ వాడడం, విడాకులు ఎక్కడ వాడడం అన్నది తెలుస్తుంది. సాంసారిక రంగంలో విస్తరాకులతో పాటు విడాకులకున్నూ కొద్దిపాటి ప్రయోజనంవున్న ట్టు సాంఘికవ్యవస్థలో అక్కడక్కడ ఆవద్ధర్మంగా "విడాకుల"కు అవసరం కలగవచ్చు అందుకే "విడాకులచట్టం" వచ్చింది. ఆ "విడాకుల"ను వాడుకోవడం, వాడుకోకపోవడం విచారించి ఎవరి విషయంలో వారే నిర్ణయం చేసుకోవడంలోనే తెలివి తేటలున్నవిగాని వింతగా, విడ్డూరంగా చెప్పుకొంటూ విస్తుపోవడంలో లేనేలేదు "మాటలసందర్భంలో ముసుబోలు వారు పిడూరికి చేరినార"న్నట్లు మహిళల సమస్యల్లో అనవసరంగా ముక్కుదూర్చడం మర్యాదకాదు కాబట్టి ఇంతటితో విరమిస్తాను. శెలవు. ★